# 8

## తిబ్నీ

# విభజనలోని కీడులు

*మూల వాక్యము 1 రాజులు 16:15-22*

కుటుంబాలను, సంఘాలను, దేశాలను విడదీసే రాక్షసిచ్ఛాయలో పొంచియుండేది అంతరంగ కలహమే. గెలవటానికి అపవాది యొక్క (మోటో) ఉద్దేశాలలో ఒకటి “విభజించి ఆక్రమించుకోటం.” “తనకు తానే వేరుపడిన కుటుంబం నిలువదు” అని ఎరిగియుండి దేవుని ప్రజలను నాశనం చేయటానికి సహోదరునికి విరోధంగా సహోదరుని త్రిప్పుతాడు. సత్య గృహాన్ని కూల్చటానికి వడ్రంగి పిట్టలవలన కాకపోతే, చదలు ఉపయోగించి వాడు మెల్లగా అంతర్గతంలోనుండి పాడు చేస్తాడు.

తనకున్న యితర కష్టాలన్నిటితోపాటు, జాతీయ విభజనతో ఇశ్రాయేలు పెనుగులాడవలసి వచ్చేది. వారి పతనంలో చివరి అంచుకు దాదాపుగా అది చేరుకుంది. విభజనచే పరధ్యానంలో ఉండిపోవటానికి ఇశ్రాయేలు దేశంగా సిద్ధపడియుండలేదు. ఈ దేశము విఫలులైన ముగ్గురు రాజుల గుండా వెళ్లింది. క్రీ.పూ. 931నుండి ఐదుగురు రాజులు ఏలుబడి చేశారు. ఈ ఐదుగురును దేవుని తీర్పులు తమ మీదికి వచ్చి చచ్చారు. ఈ ఐదుగురులో (యరోబాము) దేవునిచేత మొత్తబడ్డాడు, (నాదాబు మరియు ఏలా) యిద్దరు హత్య చేయబడ్డారు, (జిమ్రీ) ఆత్మహత్య చేసుకున్నాడు. బయెషాకు ఏమి సంభవించిందో మనకు తెలియదు. యరోబాము, బయెషాలు దీర్ఘ కాలంగా ఏలుబడి చేశారు, యరోబాము ఇరవైరెండు సంవత్సరాలు, బయెషా ఇరవైనాలుగు సంవత్సరాలు పాలించారు. యరోబాము తన కాలాన్ని క్రొత్త మతాన్ని ఏర్పాటు చేయటంలో గడిపాడు. బయెషా అయితే యరోబాము మతాన్ని కొనసాగించడంలో నిమగ్నమయ్యాడు. గనుక, దేశానికి అవసరమైన ఆత్మ సంబంధమైన నాయకత్వాన్ని యిచ్చుటలో వీరిద్దరు విఫలులయ్యారు. ఇలా తప్పిపోవటానికి ఫలితంగా ఇశ్రాయేలు బలహీనపరచబడిన స్థితికి ఆత్మసంబంధం గాను, నిర్మాణాత్మకంగాను చేరుకొనిరి. ఆత్మసంబంధమైన జీవితాన్ని లోనికి పంపించి దేవునికి తిరిగి సమర్పించుకొనేలా చేయవలసిన అత్యవసర స్థితిలో ప్రజలు ఉండిపోయారు. దేశాన్ని ఏకంగా బంధించి తిరిగి దేవుని యొద్దకు తెచ్చుటకు ఎవరో ఒకరు అవసరమై ఉన్నది లేదా చావు దగ్గర్లోనే ఉంది. ఒకవేళ రాబోయే రాజు సమాధానమై (జవాబై) ఉండవచ్చు.

దేవుని వెదకేవారికందరికి నిరాశ కలిగించునట్టుగా, తరువాత వచ్చిన రాజునందు, తిబ్నీయందు ఏ నిరీక్షణ లేదు. సింహాసనం మీద రాజును పెట్టే తరువాత ప్రయత్నము పరిస్థితులను మరి యెక్కువైన క్షీణ దశకు తెచ్చి యుద్ధం చేసే రెండు ముఠాలుగా

విభాగింపనుంది. ఈ సంఘర్షణ నాలుగు లేక ఐదు పగుళ్లను దేశములోనికి తెచ్చెను. ఈ సంవత్సరాలలోని ఇశ్రాయేలు యొక్క అనైక్యత దేశము లేకుండపోయే స్థితికి నెట్టివేసింది. ఎక్కువ కాలం రాజ్యం యిలా విభాగింపబడిన స్థితిలో కొనసాగుంటే, తప్పక అది ఉత్తరమునుండి రేగుచున్న దమస్కు యొక్క శక్తివలన కాని, తూర్పునుండి వచ్చే అష్షూరీయులచేత గాని నాశనం చేయబడేదే. దాని మరణ గంటలు మ్రోగే ఘడియలకు దేశము వచ్చి చేరుకొంది.

వారిని మరణావస్థకు తెచ్చింది ఏది? ఈలాటి దుష్ట స్థితిని అపవాది ఎట్లు కొని వచ్చాడు? నాశనం చేయటానికి వాడు ఉపయోగించే ప్రియమైన పరికరం విభజనను ఉపయోగించాడు.

ఇశ్రాయేలులో సగం మందిచే అభిమానాన్ని పొందిన ఒమ్రీ మరొక సగం మందిచే అంగీకరింపబడలేదు. ఒమ్రీ యొక్క పదవి నియమానికి నిరసన చూపినవారు తిబ్నీ అనేవానిని తమకు రాజుగా ఏరుకున్నారు:

> అప్పుడు ఇశ్రాయేలువారు రెండు జట్లుగా విడిపోయి, జనులలో సగముమంది గీనతు కుమారుడైన తిబ్నీని రాజుగా చేయవలెనని అతని పక్షమునను, సగముమంది ఒమ్రీ పక్షమునను చేరిరి. ఒమ్రీ పక్షపువారు గీనతు కుమారుడైన తిబ్నీ పక్షపువారిని జయింపగా తిబ్నీ చంపబడెను; ఒమ్రీ రాజాయెను. యూదారాజైన ఆసా యేలుబడిలో ముప్పది యొకటవ సంవత్సరమున ఒమ్రీ ఇశ్రాయేలువారికి రాజై పంద్రెండు సంవత్సరములు ఏలెను; ఆ పంద్రెండింటిలో ఆరు సంవత్సరములు అతడు తిర్సాలో ఏలెను (16:21-23).

నాలుగు లేక ఐదు సంవత్సరాలు తిబ్నీ ఇశ్రాయేలులో ఒక భాగాన్ని ఏలగా (క్రీ.పూ. 885నుండి 881వరకు) ఒమ్రీ మిగిలిన భాగాన్ని ఏలాడు. ఈ విభజన కాలంలో ఈ రెండు భాగాల మధ్య అంతర్ యుద్ధం రేగింది. ఇందులో చివరికి ఒమ్రీ తిబ్నీని గెలిచి ఏకైక పాలకుడయ్యాడు.

తిబ్నీ తెలియబడని వ్యక్తియైయున్నాడు. అతడు ఇశ్రాయేలు చరిత్ర రంగస్థలం మీదికి తటాలున వచ్చి కానరాకుండ పోయాడు. అతడు ఎలాగు చనిపోయాడో కూడ మనకు తెలియదు. అతడు యుద్ధంలో చంపబడ్డాడా? అతని మరణం యొక్క కారణం అతనితోనే చచ్చిపోయిందా? మనకు తెలియదు.

ఇశ్రాయేలు యొక్క ఐక్యతనుండి విభజనలోనికి అతడు నడిపించాడని మాత్రం మనకు తెలుసు. అతని కారణం న్యాయమైనది లేక ఘనమైనది అని లేఖనాలలో ఏ సూచనా లేదు. నీతి మార్గంలోను, దేవుని వాక్యాన్ని ఘనపరచే మార్గంలోను ప్రజలను అతడు నడిపించి ఉన్నట్లయితే పరిశుద్ధాత్మ ఆ విషయాన్ని తప్పక సూచించి ఉండేవాడే.

విభజన రెండు విధాలుగా ఉంటుంది: విశ్వాస సంబంధమైన విభజన, కుతంత్రపు విభజన. దేవుడు మొదటి దానిని కలిగిస్తాడు, అపవాది రెండవ దానిని కలిగిస్తాడు. ఒకటి పరలోకమునుండి వచ్చేది, రెండు భూమినుండి వచ్చేది. మొదటి రకమైన విభజన వ్రాయబడిన సత్యము సజీవమైన సత్యమునుండి కలిగేది (2 కొరింథీయులకు 6:16-18). "ఖడ్గమునే గాని సమాధానమును పంపుటకు నేను రాలేదు" అని యేసు అన్నారు

(మత్తయి 10:34బి). యేసును వెంబడించాలనే తీర్మానము కుటుంబాన్ని భార్య, భర్తను లేక స్నేహితులను విడదీయవచ్చు. ఇలాంటి విభజన దేవుని గౌరవించునదై ఉంది. క్రైస్తవుడైనందుకు క్రీస్తులోనున్న నీ విశ్వాసాన్ని ప్రజల యొద్దనుండి నిన్ను నీవు వేరు చేసికోవలసియుంటుంది. వారు నిన్ను క్రీస్తునందు విశ్వాసమునుండి తొలగించవచ్చు. క్రీస్తుపట్ల నీకున్న పలుకుబడిని పాడుచేయవచ్చు. అట్టి సందర్భాలలో నీవు వారిలోనుండి బయటకు రావాలి. ఈలాటి విభజన అవసరమైంది, గంభీరమైంది. అట్టిది దేవుని చిత్తమై ఉంటుంది. అది అంగీకారమైన విభజన, శపితమైనది కాదు.

కుతంత్రంతో కూడిన విభజన గుర్తించవలసియుంది, దాన్ని విడిచిపెట్టవలసియుంది. పౌలు యిలా వ్రాశాడు,

> సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలుగజేయువారిని కనిపెట్టియుండుడని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. వారిలోనుండి తొలగిపోవుడి. అట్టివారు మన ప్రభువైన క్రీస్తుకు కాక తమ కడుపునకే దాసులు; వారు ఇంపైన మాటలవలనను ఇచ్చకములవలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు (రోమా 16:17, 18).

కుట్ర చేసే ప్రజలు కలతపెట్టేవారును, నడచుచున్న సంఘర్షణలై కలతపెట్టటానికి సమయం కొరకు కనిపెట్టుతారు. అభిప్రాయాలమీద, వ్యక్తులమీద, వ్యక్తిగతమైన కోర్కెలమీద విభజన కలిగిస్తారే కాని, సత్యము మీద కాదు.

ఇశ్రాయేలీయులు అనుభవించిన విభజన ఏ కోవకు చెందింది: విశ్వాసనీయమైనదా? లేక కుట్రతో కూడిందా? అది కుట్రతో కూడినదైయుండాలి, అది జరుగకూడని విభజన, దేవునిది కాదు గాని ఈ విభజన అపవాది పనిని బలపరచేది.

నీవు ఊహించగలవా? ఆత్మసంబంధమైన మరణపు అంచున ఊగిసలాడుతున్న ఈ దేశము కుట్రవలన రెండు భాగాలుగా తునిగిపోయి ఒకరితోనొకరు యుద్ధము చేసుకోడానికి తమకు మిగిలిన బలాన్నంతటిని బలపర్చుకొనేవారు. వారి అంతర్ యుద్ధము యొక్క కఠినత్వాన్ని అధికం చేసుకునే దానికంటె మరి శ్రేష్ఠమైన పనులలో వ్యవహరించ వలసియుంది.

ఇశ్రాయేలు చరిత్రలో ప్రత్యేకించి ఈ పేజీ మనకు బోధిస్తుంది. మిగిలిన సత్యాల మధ్య, విభజన యొక్క కీడులను మనకు వ్యక్తపరుస్తుంది. వారి పతనాలు అనే కన్నీళ్లగుండా ఈ కీడులను చూడుము. ఈ కీడులను శ్రద్ధగా తూకం వేయి. అవి నిన్ను బాధించకుండ ఉండునట్లు తీర్మానం చేసికో.

## విభజన మన బలాన్ని క్షీణింపజేస్తుంది

కుట్ర యొక్క విభజనలో మనం గమనించవలసిన మొదటి కీడు ఏమంటే అది మన బలాన్ని క్షీణింపజేస్తుంది. దేశము యొక్క ఆత్మసంబంధమైన జీవితాన్ని పునరుద్ధ రించటంవైపు తన శక్తినంతటిని ఇశ్రాయేలు మలచవలసియుంది. దానికి బదులు, నాలుగైదు సంవత్సరాలుగా కుట్రకు సంబంధించిన విభజనను తొలగించుటయందు

తన శక్తిని ఉపయోగించింది. ప్రార్థనా కూడికలు కలిగియుండేదానికి బదులు వారు యుద్ధ సంబంధమైన గోష్ఠిలను చేసారు; ప్రసంగాలను ఆలకించడానికి కూడి వచ్చేదానికి బదులు వారు తమ ఖడ్గములను పదునుపెట్టుకోడానికి కూడి వచ్చారు. వారికున్న మూలాలు దేవునిది కాదు. మనుష్యుల యిష్టమును సాధించటానికి ప్రయోగించబడింది.

చిన్నదై, ఏకముగానున్న చిన్న గుంపైన బలమైనదే; విభజింపబడిన ఏ పెద్ద గుంపైన బలహీనమైనదే. ఆత్మసంబంధమైన యుద్ధాలకు అవసరమైన బలం విభజననుండి వచ్చే హృదయ వేదనలను, చింతలను ఎదిరించి పోరాడటానికి మలచబడుతుంది. తన్నుతున్న కంచర గాడిద ముందుకు వెళ్లలేదు; ఒకరితో ఒకరు పోట్లాడుకొనే జనులు ముందుకు సాగిపోలేరు.

పుల్లలనుపయోగించి ఐక్యతను గూర్చిన పాఠాన్ని తండ్రి తన కుమారులకు చెప్పినట్టు నీవు వినియుండవచ్చు. వారందరి యెదుట అతడు ఒక పుల్లను ఎత్తుకొని విరిచాడు, “ఒక పుల్లను విరవటం తేలికైనట్లు మీరు చూస్తున్నారు అని అతడు తన కుమారులకు చెప్పాడు.” రెండు పుల్లలను పట్టుకొని కొంత అధికమైన ప్రయాసతో విరిచాడు. అతడిట్లన్నాడు, “కుమారులారా, కేవలము మీరిద్దరే ఏకముగా నిలిచియుంటే, మీరు జయింపబడడం కష్టం.” తండ్రి కొన్ని పుల్లలను కలిపి విరవడానికి ప్రయత్నం చేసాడు. తన వట్టి చేతులతో వాటిని విరవటం అతనికి అసాధ్యమైయింది; అవి బహు బలంగా ఉన్నవి. అప్పుడు పాఠము వచ్చింది. “కుమారులారా, మీరందరు ఏకముగా నిలిచియుంటే అపవాది మిమ్మును జయించటం అసాధ్యమౌతుంది. మీలో ఒకడు ఒంటరిగా బలహీనుడే. ఇద్దరు కలిస్తే బలంగా ఉంటారు. మీరందరు ఏకమైతే ఓడింపబడనొల్లరు.” ఈ పాఠం సత్యాన్ని బోధిస్తుందని మనకందరికి తెలుసు.

తేటగా ఆలోచిస్తుండగా ఐక్యత యొక్క విలువను తక్కువగా తలంచువాడెవడు? ఇశ్రాయేలు తక్కువగా తలంచారు. ఏదియెలాగున్నా, మనము కూడ చేస్తాం. ఇశ్రాయేలు దేవుని దగ్గరకు వెళ్లి వారి రాజును ఏరుకోమని ఆయనను అడిగియుండవలసింది. అప్పుడు దేవుడు ఏరుకొన్నవాన్ని కలిసి ఏకంగా వారు నియమించుకోవలసింది. వారు అలా చేసి ఉన్నట్లయితే దేవుని చిత్తము జరిగించియుండేవారే, ప్రజలుగా వారు ఏకమైయుండేవారే. జయింపనలవికాని దేశముగా రూపొందుండేవారు. ఏదియెలాగున్నా, జనులు తమ సొంత యిష్టాన్ని చేయ కోరారు. అందువలన వారు ఏకీభవించలేకపోయారు. ఒక సంగతి మరియొకదానికి నడిపించింది, కలహం రేగింది. ఎప్పుడూ అది అలాగే జరుగుతుంది దేవుని మార్గాన్ని నిరాకరించటం వల్ల విభజన సహజంగా పుట్టుతుంది. పరిస్థితులు బలవంతం పెట్టబడినప్పుడు మాత్రమే ప్రజలు ఏకంగా కూడి వస్తారు లేదా దేవుని చిత్తానికి లోబడనంగీకరించినప్పుడు అది జరుగుతుంది. ప్రజలందరు వెదకేది కోరేది తరువాత మార్గమైయుండాలి.

## విభజన మన నమ్మకత్వాన్ని తీసివేస్తుంది

మనము పోగొట్టుకోలేనిదిగా విభజన తెచ్చే మరొక కీడేమంటే మన నిజాయితిని దాని స్థలమునుండి తొలగిస్తుంది. ఇశ్రాయేలు దేవునికి ఇశ్రాయేలీయులు ఏకైక

నిజాయితిని కలిగియుండాలి. ఆయనే వారికి ఏకైక నాయకుడైయుండాలి. రాజు వారికి భూమిమీద ఆయన ప్రతినిధి అయి ఉంటాడు. భూమిమీద దేవునికి "వేరైన ప్రజలుగా" ఉండునట్లు నడిపించటం రాజు యొక్క పనియైయుంది. ఇశ్రాయేలీయులు విభాగింపబడినప్పుడు ప్రతి కుటుంబము ఈ రెండు గుంపులలో ఏదో ఒక భాగానికి నమ్మకమైయుండాలి. దేవుని క్రింద ఒకే ఆత్మ, ఒకే హృదయము గల ఏక జనమై ఉండుటకు బదులు, ఇశ్రాయేలు రెండు దేశాలయ్యారు. అందులో ప్రతి ఒక్కటి మరొక దానిపై ఆధిపత్యానికి కృషి చేస్తున్నాయి. దేవుని క్రింద వారు ఒకే దేశమై ఉండటం ఎలా కుదరనిదైయుంది? వారి సమర్పణ దేవునినుండి ఒక పక్షానికిని దేవుని చిత్తమునుండి వారి అభిష్టాలకును మార్చబడింది.

క్రొత్త నిబంధనలో శరీర సంబంధమైన లక్షణాలైన అసూయ, కలహము మరియు విభజనలు చేర్చబడ్డాయి (1 కొరింథీయులకు 3:3). వేరు విధంగా చెప్పాలంటే, శరీర సంబంధమైనది నాట్యమాడటం, త్రాగటం, నగ్న సినిమాలు చూడటం అనేదానికంటే మించినదైయుంది. ఈ మూడు చర్యలనుండి నేటి ప్రజలలో కొందరు భయముతో వెనుక తీసికొంటారు. అలా చేయటం మంచిదే, అయితే విషాదకరంగా అదే ప్రజలు అసూయ, కలహము, విభజనలు అనేవాటిలో ఆరితేరి ఉంటారు. కలహము, విభజన తరములలో సంఘమునకు చేటైయున్నట్టుగా పరిశుద్ధాత్మ ఎరుగును. ఏ యితర కీడులకంటెను కలహం నీకు చేటైయున్నట్టుగా పరిశుద్ధాత్మ ఎరుగును. ఏ యితర కీడుల కంటెను కలహం అనేదానికి విరోధంగా ఆయన హెచ్చరించాడు. మన దృష్టిని ఇది ఎక్కువగా ఆకర్షించుకొంది.

మతశాఖలు ఉద్భవించటంలో మన నమ్మకత్వాన్ని పోగొట్టుకొనే కీడు మనం చూడలేదా? క్రైస్తవుడు అని చెప్పుకొనేవారు విభాగింపబడి కుట్రను ప్రోత్సహించలేదా? వారు తమకు ప్రత్యేకమైన పేరులిచ్చుకుంటారు. తమకొరకై విశేషమైన విశ్వాసాలను వ్రాసుకుంటారు. తాము కొనసాగించటానికి తమకొరకై సంస్థలను ఏర్పరచుకొంటారు. క్రీస్తుకు, ఆయన సంఘానికి చూపవలసిన నిజాయితి లేక నమ్మకత్వం "వారి సంఘానికి," "వారి విశ్వాసాలకు" కనుపరుస్తారు. ఆయన వారి సంపూర్ణ సంకల్పమైయుండవలసినప్పుడు క్రీస్తువారి సంకల్పాలలో ఒక భాగమైయుంటాడు. పరపక్ష ద్వేషము లేకుండ దేవుని వాక్యాన్ని సంప్రదించడానికి మాత్రమే నీవు సమయాన్ని తీసికొన్నట్టయితే అందులో ఏ మతశాఖయు లేనట్టు కనుగొంటావ్. ఒకే క్రీస్తు కలువరిలో చనిపోయినప్పుడు ఆయన ఒకే సంఘాన్ని కొన్నట్టు లేఖనాలు ప్రకటిస్తాయి (ఎఫెసీయులకు 4:4, 5; అపొస్తలుల కార్యములు 20:28) అది "నా" సంఘం కాదు "నీ" సంఘం కాదు లేక "మన" సంఘం కాదు, అది ఆయన సంఘం. క్రీస్తు యొక్క చిత్తానికి లోబరచుకొనకుంటే ఎవడును దానిలో చేర్చబడడు ఏమియు కలపకుండ, తీసివేయకుండ కేవలం క్రీస్తు సంఘంగా జీవించకుంటే క్రీస్తుకొరకు ఎవడును సరిగా జీవించువాడు కాదు.

నా విద్యార్థులకు ఈ గొప్ప తప్పుకు విరోధంగా తమ్మును జాగ్రత్తగా కాచుకోవాలని నేను చెప్తూతూ ఉంటాను: అభిప్రాయాలు, వ్యక్తిత్వాలు, లేక వ్యక్తుల అభీష్టాలు అనేవాటిపై సంఘమును విడదీసినట్టు నీ సువార్త పరిచర్యలో రికార్డు కలిగియుండునట్లు అంత్య

దినాన దేవుని సింహాసనము నొద్దకు రావొద్దు. నీ పేరుకు వ్యతిరేకంగా నీవుంచుకోగలిగిన అతి చెడ్డ రిమార్కులలో అది ఒకటి. నీవు సువార్త ప్రసంగీకుడవు సమాధానం చాటించు, ఆత్మసంబంధమైన ఐక్యతనేగాని విభజనను ప్రకటించకు, సహోదరులను ఏకము చేయి వారిని విడదీయకు. దేవుడు సమాధానమునకు దేవుడు; క్రీస్తు సమాధానమునకు అధిపతి; సువార్త భూమిమీద సమాధానమును సకల జనులయెడల మంచిని కోరు వర్తమానమై ఉంది.

## కేంద్రీకరించిన దృష్టిని విభజన చెదరగొడుతుంది

విభజన యొక్క మూడవ కీడు ఏమంటే కేంద్రీకరింపవలసిన దృష్టిని చెదర గొడుతుంది. అది మనలను ప్రక్కదారి పట్టిస్తుంది, మరొకదాన్ని నొక్కి చెప్పుతుంది, దేవుని ఉద్దేశమునుండి మనలను తీసివేస్తుంది.

ఇశ్రాయేలు కేంద్రీకరింపవలసిన దృష్టి ఏమైయున్నది? ఇశ్రాయేలు తమ పిలుపునకు, తన కొరకైన దేవుని ఉద్దేశానికి నమ్మకంగా ఉండి ఉన్నట్టయితే ఆమె దేవుని చిత్తాన్ని వెదకుతూ ఉండేదే. తన దేవుడైన యెహోవా యొక్క గుణాతిశయమును తన చుట్టునున్న దేశములకు ఇశ్రాయేలు ప్రచురము చేయుచుండవలసియుంది. దేశము రెండు భాగాలుగా విడిపోవడంతో ఇశ్రాయేలు యొక్క దృష్టి సింహాసనంపై "మన" రాజు లేక "వారిమీద" జయమొందాలి అనేదానిగా మారిపోయింది.

అదే విపత్తు తరచుగా సంఘానికి సంభవించింది సంభవింపవచ్చు గుంపులుగా మనము చెదరినప్పుడు సంఘం కొరకై దేవుని నిజమైన ఉద్దేశాన్ని మనము చూడలేక పోతాం: దేశాలకు సాక్ష్యముగా వుండలేక పోవటం, లోకానికి సువార్త ప్రకటించలేక పోవటం (మార్కు 16:15; 1 తిమోతి 3:15). దేవుని చిత్తానికి బదులు, మన ప్రత్యేకమైన మతాలకు సంబంధించిన పన్నాగాలు, గమ్యాలు నెరవేర్చుకోవటానికి దృష్టిని పెట్టేదిగా విభజన చేస్తుంది.

వాటి ఉనికికి దైవికమైన ఉద్దేశాన్ని అక్షరార్థంగా పోగొట్టుకొన్న, విడిపోయిన సంఘాలను నేనెరుగుదును. ఏకముగానున్న స్థానిక సంఘాలుగా, భూమి యందంతటికి సువార్తను తీసికొని వెళ్లేవిగా అవి పని చేసియుండేవి. దానిమీద ఖర్చుపెట్టటానికి వారికి డబ్బుంది, ఆ పక్షంగా పనిచేసే సభ్యులు వారికున్నారు. కాని వారు ముక్కలుగా విడిపోయారు. అలాగు విడిపోయిన గుంపులో వారు సొంత భవనాలు కట్టుకోవాలి. వారివ్వగల డబ్బంతా అవే తీసికొన్నాయి. వెనుక మిగిలిపోయిన గుంపులు ఎంత చిన్నవంటే కేవలం వారికున్న భవనాల్ని మెయిన్‌టెయిన్ చేసికొనుటలో సరిపోయింది. ఈ ప్రతి సందర్భంలోను ఏదైన చేయగలిగిన ఐక్య సంఘము రెండు సంఘాలుగా అవ్వటంతో తమ్మునుతాము (సపోర్టు) నిలబెట్టుకోవటం కంటె ఎక్కువ ఏమి చేయలేకపోయాయి. విభజన కేంద్రీకరించబడిన దృష్టిని చెదరగొట్టుతుంది. తిబ్నీ, ఒమ్రీలతో ఇశ్రాయేలు ఏమి అనుభవించిందో అవి దాన్నే అనుభవించాయి.

ఇశ్రాయేలు విభజనకు లోనైయున్నప్పుడు దృష్టిని చెదరగొట్టు కీడు వారి మీదికి దిగింది. వారి అభ్యుదయాపేక్షకు దైవికమైన ఉద్దేశములు లేకుండ చేయబడింది. వారు దేవుని చిత్తాన్ని వెదకే రూపులో లేరు. "సంగతులు నా విధానంలో చేయాలని" మొగ్గచూపే అన్ని దేశాలవలె వారు మారిపోయారు.

## ముగింపు

ఇశ్రాయేలు యొక్క అంధకార ఘడియలు నేర్పించే పాఠాన్ని మనం నేర్చుకొంటామా? విభజన ఆయన యొద్దకు కాదు, ఆయననుండి దూరంగ నడిపిస్తుంది. అది మన బలాన్ని ఎండగడుతుంది, మన నమ్మకత్వాన్ని నీరు కారుస్తుంది, మన దృష్టిని క్రొత్త దారి పట్టిస్తుంది.

కన్సాస్‌లోని గోధుమ పొలంలో తప్పిపోయిన చిన్న బాలిక యొక్క కథను చెప్పారు. ఆమె తన తల్లి యొద్దనుండి నడచుకొంటూ పోయి తన దారిని పోగొట్టుకొని ఎత్తుగా నిలిచిన ధాన్యపు పంటలో తను కనబడకుండ పోయింది. తాను తప్పిపోయిన సంగతి తెలిసికొన్నప్పుడు విస్తరించి వెదకడం జరిగింది. సమయాన్ని ప్రధానంగా ఆలోచన చేయవలసింది, ఎందుకంటే రాత్రులు చలిగాలులతోపాటు యితరమైన అపాయాలుంటాయ్. వెదకేవారు ప్రతి దిశగుండా వెదకారు అయినను ప్రయోజనం లేకుండపోయింది. ప్రశస్తమైన కాలం గడిచిపోయింది. పగటి కాలంలో వెదకటం ముగిసిపోయింది. తరువాత రాత్రి వచ్చింది. రెండవ దినపు ఉదయ కాలమున వెదకే నాయకులలో ఒకడు యిలా సలహా యిచ్చాడు. వెదకే ప్రతి ఒక్కరు మరియొకని చేయి పట్టుకొని పొడవైన లైనుగా తయారైయి ప్రతి అంగుళాన్ని శోధవేస్తూ ఆమెను కనుగొనేవరకు వెదకనారంభిద్దాం అన్నాడు. అప్పుడు వారి చేతులు కలిపి ఊడ్చినట్టుగా వెదకడానికి ఆరంభించారు. కొద్ది సమయంలోనే బాలిక కనిపించింది. ఆమె పొలాల మధ్యలో ఉంది. వెట్ట కలిగించుకొనే ప్రయత్నంలో పనల మధ్య కౌగలించుకొని ఉంది. కాని వారామెను చాలా ఆలస్యముగా కనుగొన్నారు. ఆమె చచ్చిపోయింది. తరువాత ఒక వ్యక్తి యిలా అన్నాడు, "మనము వెంటనే చేతులు కలిపియుండినట్లయితే ఆమె ప్రాణాన్ని రక్షించియుండేవారమే." నశించిన వారిపట్ల క్రీస్తు సందేశాన్ని తీసికొని వెళ్లే విభజింపబడిన మత ప్రపంచము యొక్క ప్రయాసను గూర్చి దేవుని మాట అలాగే అయి ఉండొచ్చు. స్పష్టమైన లేఖన ఉపదేశానికి లోబడుటవలన చేతులు కలిపి, కేవలము క్రీస్తు యొక్క సంఘమైయుండుటవలన నిజంగా క్రీస్తునందు ఏకమై ఉన్నట్టయితే ఈ లోకంలో పాపము యొక్క గుప్పిట్లో ఉన్న అనేక మందిని తప్పించగలిగియుండేవారమే. అవిధేయతవలనను, విభజనవలనను కుంటుపడి యుండి లోబడేలా చేయటం ప్రక్కనుంచి, లక్ష్యములేని దుష్ట లోకము సువార్తను వినేలా చేయలేకపోతున్నాం.

క్రీస్తునందలి ఏకత్వం దేవునికి ప్రశస్తమైనదిగాను నరుని ఆకర్షించేదిగా ఉంటుంది. క్రీస్తునందలి మన ఏకత్వం క్రైస్తవ్యం యొక్క ప్రామాణికత్వమునకు రుజువైయుంది. క్రైస్తవేతరులు సైతం విభజనలో ఉండే కీడులను గమనించగలరు. అందరికి విభజన కాదు, ఏకత్వము కావాలి.

దేవుని సముఖానికి కలిసి ప్రయాణం చేసే యాత్రికులమై ఉన్నాం. క్రైస్తవులం అని చెప్పుకొనేవారందరు అపొస్తలుల కార్యములయందు ఆది క్రైస్తవులు కనుపరచిన సహవాసములోని సహోదరత్వమును, ఏకత్వమును వెదకువారైయుండాలి.

క్రొత్త నిబంధన క్రైస్తవులుగా సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడుకొనుటకు విన్నవించుదాం, ఎల్లవేళల ప్రదర్శించుదాం (ఎఫెసీయులకు 4:3). యేసు యొక్క రాకకొరకు మనము వేచియుండగా 2 పేతురు 3:14 మన ఎజండా అయివుండాలి: "ఆయనచే సమాధానము గలవారమైనట్టు కనుగొనబడుదుము" (ఆయన దృష్టికి సమాధానము గలవారమైనట్టు కనబడుదుము).

**నేర్చుకొనవలసిన పాఠము:**
**విభజన దేవునినుండి కాదు,**
**అపవాదినుండి కలిగేదే.**
**దానినుండి తొలగిపో.**